# ది ఫ్రెండ్ ఇన్ నీడ్...

## పాండ్రంకి సుబ్రమణి

"అమ్మా! అమ్మా!"

వేణు పిలుస్తూ, నలుదిక్కులా తల్లిని వెతుకుతూ వంటగది వేపు దూసుకు వచ్చాడు. అక్కడ అన్నయ్యకు అడ్డు తగలి, నవ్వుతూ అడిగింది విశాలి.

"ఏం కావాలి? నన్నడగరా అన్నయ్యా! మొన్న కొన్న కొత్త పేనా పరేసుకున్నావా?"

"కాదు."

"బనియను కనిపించడం లేదా?"

"ఉష్! పనికిరాని పెద్దరికం చూపించకు." అని చెల్లిని గసురుకొని తల్లి కోసం మరో మారు కేక పెట్టాడు వేణు.

"అబ్బ! వస్తున్నారా నాయనా! ఏమిటి? చిల్లర డబ్బులు కావాలా?"

"అది కాదమ్మా! గజపతి వస్తున్నాడమ్మా! రేపు మధ్యాహ్నం బండికి వస్తున్నానని కార్డు పంపాడు."

"గజపతి గారా! వారెవరు? నీకున్న వంద మిత్రులలో అతనొకడు. కచ్చితంగా కలెక్టరుగారు మాత్రం కాదు. దీని కెందుకురా అన్నయ్యా ఇలా గాబరా పడతావు?" అన్నయ్యను రెచ్చగొట్టడానికి మళ్ళీ అడ్డు వచ్చి నిలిచింది విశాలి. ఈ సారి వేణు కోపం ఆపుకోలేక నాలిక గట్టిగా కరచుకొని చెల్లి వేపు చూశాడు.

"నిన్ను నోర్మూసుకోమన్నానా?" అని తల్లి వేపు తిరిగి.

"అమ్మా! వాడికి యేదైనా స్పెషల్ చేసి పెట్టమ్మా! నువ్వు చేసే చేగోడీ లంటే గజపతికి పంచప్రాణాలమ్మా!" అంటూ తల్లిని సమీపించాడు. అంతవరకూ నిశ్శబ్దంగా వింటూ నిల్చున్న ముత్యాలమ్మ సన్నటి నిట్టూర్పు విడిచింది. వేణు ఫ్రెండ్సు అడపాదడపా ఇంటికి రావడం రివాజే! స్నేహితులంటే కొడుక్కి పంచప్రాణాలని ఆమెకు తెలుసు. ఇంటికి వచ్చే పాత స్కూలుమేట్సుకీ, నేటి కాలేజ్ మేట్సుకీ ఏదో ఒకటి చేసి పెడుతూనే ఉంటుంది. కొడుక్కి ఇంట్లోని ఆర్థిక పరిస్థితిని అంచనా వేయగల పరిపక్వత లేదని ఆమెకు తెలుసు. అది కొడుకు తెలుసుకొని చేసేదేమి లేదని కూడా ఆమెకు తెలుసు. మొదటి నుండి ఆటుపోటులకు సులభంగా కదలని మనోదార్ఢ్యం ఆమె అలవర్చుకుంది. కాని, ఇప్పుడు గజపతి రాక గురించి విన్న వెంటనే ముత్యాలమ్మకు కంపరం వంటిదేదో కలిగింది. అలాగని గజపతి అంటే, అయిష్టమని కాదు. ఎటొచ్చీ, కొద్ది మందిలో సాధారణంగా, కనిపించే ఓ దురలవాటు అతడిలో ఉంది. మితిమీరిన 'చొరవ కనబరుస్తాడు. కొడుకు వెల్లడించిన కోరిక మేర, చేగోడీలు చేసేంత వరకూ ఆగే వ్యక్తి కాదు గజపతి. చేగోడీలు మాత్రం తీసుకొని వెళ్ళే వ్యక్తి కూడా కాదు. ఇంటి గుమ్మం తొక్కీ తొక్కకుండానే అతడు ఆకలంటూ ఆవురావురని వంట గదిలోకి వచ్చేస్తాడు. కళ్ళకు కనిపించిన దానిని అందిపుచ్చుకొని కబుర్లు చెప్తూ స్వాహా చేస్తాడు. వేణు అతని ప్రక్కనే నిల్చుని అందని దాన్ని అందుకొని మిత్రుడికి సప్లయ్ చేస్తుంటాడు. అతడు భోజనాలు ముగించి ఇంటికి బయలుదేరేప్పటికి డబ్బాలోని లడ్డూలు సగం ఖాళీ అయిపోతాయి. కారప్పూసల టిన్ను బిక్కముఖం వేస్తుంది. వెళ్తూ, వెళ్తూ, "అబ్బ! లడ్డూలు బ్రహ్మాండంగా చేశారండీ! మరి కొంచెం పెద్దవిగా ఉంటే బాగున్ను." అని ఒకకాంప్లిమెంటు పారేస్తూ, దానికో రెక్టిఫికేషన్ జోడిస్తూ నిష్క్రమిస్తాడు.

"గజపతి నామధేయుడు, భోజన ప్రియుడు." అని నవ్వును ఆపుకుంటూ తల్లి చెవిన కసుక్కుమంటుంది విశాలి. గజపతి ఎటువంటి వాడో, ఎలా వ్యవహరిస్తాడో తెలిసినా అతణ్ణి దూరంగా నెట్టేటంతటి కాఠిన్యత ముత్యాలమ్మకు లేదు. తినుబండారాలను బీరువాలో ఉంచి తాళం పెట్టడమో, మరక్కడైనా దాచి ఉంచడమో ఆమెకు అలవాటు లేదు. ఆ మాటకు వస్తే గజపతి అలా ఆవురావురంటూ ఆరగించడం కూడా ఆమెకు ఆక్షేపణీయం కాదు. ఎటొచ్చీ అతడు కనబర్చే చొరవను ఆమె సహించలేక పోతూంది. ముఖ్యంగా కొడుకు పైన అతడు కనబర్చే అధికారం ఆమెకు సుతారమూ నచ్చడం లేదు. కొడుకు అతడికి దగ్గిరుండి అడుగులకు మడుగులొత్తడం అంతకంటే నచ్చడం లేదు

అన్నమాట ప్రకారం గజపతి బండి దిగి ఇల్లు చేరాడు. మిత్రుడు అందిచ్చిన మంచినీళ్ళ గ్లాసు అందుకొని, పేము కుర్చీలో జేరబడి, "నాదొక చిన్న రిక్వెస్టురా వేణూ!" అని నీళ్ళు తాగడం ముగించి, ఖాళీ గ్లాసుని వేణు చేతిలో ఉంచాడు.

"చెప్పురా గజపతీ!"

"మీ అమ్మగారి చేసిన విజిటబుల్ పులావ్ తినాలని ఉంది. ఓ గంట ఆలస్యమైనా ఫర్వాలేదు. తినే వెళ్తాను." పక్క గదిలో నిల్చుని మిత్రుల సంభాషణ వింటూన్న విశాలి మొదటి సారిగా ఉలిక్కిపడింది. గజపతి గొంతున ధ్వనించిన పట్టుదల ఆమెను కించిత్ భయపడేట్లు కూడా చేసింది.

"వన్ మినిట్. అమ్మకు చెప్పి వస్తాను." అని అమ్మను వెతుక్కుంటూ వెళ్ళాడు వేణు. అప్పుడు విశాలి చటుక్కున అన్నయ్యకు అడ్డువచ్చి నిల్చుని అడిగింది. "ఎప్పుడైనా విజిటబుల్ పులావ్ చూసి ఉన్నావా?"

"చూసినట్లే జ్ఞాపకం."

"తిని కూడా ఉంటావులే! దాని ప్రిపరేషన్‌కి ఎన్ని సామాన్లు కావాలో, ఎటువంటి బియ్యం కావాలో, ఎంతటి నూనె ఖర్చవుతుందో తెలుసా?"

"అదంతా అమ్మ చూసుకుంటుందిలే, నువ్వు అడ్డులే!"

"సరే, మంచిది. నాదొక చిన్న ప్రశ్న. బదులిస్తావురా?"

"తరవాత."

"కాదు. ఇప్పుడే బదులు కావాలి."

"అడుగు."

"నువ్వు కూడా గజపతి గారింటికి వెళ్ళే ఉంటావు. ఇలా పెద్ద పెద్ద లడ్డూలు, విజిటబుల్ పులావ్‌లు కావాలని అడిగావా?"

"నేను అడక్కపోయినా అన్నీ తినమని వాళ్ళు అడుగుతారు. ఇంకా యేమైనా చేసి పెట్టాలా అని అడుగుతారు."

నువ్వేమంటావు?"

"అవేవీ వద్దు. ఉన్నది పెట్టమని అడుగుతాను."

"దీనినే సభ్యత అంటారు. గొంతెమ్మ కోర్కెలు ప్రకటిస్తూ మిత్రుల గడపలు తొక్కడం సంస్కారం అనిపించుకోదు."

"ముందు నువ్వు నోర్మూసుకుంటావా లేదా? గజపతి నా ఫ్రెండు. నన్ను వెతుక్కుంటూ వచ్చాడు. మిత్రుడికి అడిగి తీసుకునే అధికారం ఉంది. మిత్రుల మధ్య సభ్యతా సంస్కారాలకు తావు లేదు. హెన్స్, మూవ్ అవే!"

అంతలో ముత్యాలమ్మ అన్నా చెల్లెళ్ళ మధ్యకు వచ్చి నిల్చుంది.

"ఎందుకే ఈ పోట్లాట? ఆ అబ్బాయి కోసం కాకపోయినా మీ అన్నయ్య కోసమైనా మనం కొన్ని చేసే తీరాలి. నీ కంటే పెద్దవాళ్ళతో అలా తగవు పెట్టుకోవడం రేపు అత్తవారింటికి వెళ్ళే అమ్మాయికి ఉండాల్సిన లక్షణం కాదు." అని కూతురిని మెత్తగా మందలించి, కొడుకు వేపు తిరిగి, "వేణూ! నువ్వెళ్ళు. నీ మిత్రుడికి పులావ్ దొరుకుతుందని చెప్పు."

వేణు చెల్లి వేపు వెక్కిరింపుగా ముక్కు ఎగరేసి సన్నగా విజిల్ వేస్తూ కదిలాడు.

గజపతి తన కిష్టమైన పులావ్‌ని భుజించి, డబ్బాలలో ఉంచిన తినుబండారాలను ఎన్నిసార్లు తీస్తే అన్నిసార్లు స్వాహా చేసి గృహాభిముఖుడయ్యాడు.

ఆ రోజు సాయంత్రం తన గదిలోకి కాఫీ గ్లాసుతో వచ్చిన తల్లిని చూసి, వ్రాస్తూన్న పేపర్లను ప్రక్కన పెట్టి, "అమ్మా!" అని పిలిచాడు.

"ఊఁ!" కాఫీ కప్పును బల్ల పైనుంచుతూ అంది ముత్యాలమ్మ.

"ఉదయం ఫీజు కోసం నువ్విచ్చిన యాభై రూపాయల్ని గజపతికి ఇచ్చేసేనమ్మా!"

ఆమె ఆశ్చర్యంగా కళ్ళను పెద్దవి చేసుకొని చూస్తోంది.

"అవునమ్మా! అర్జంటు పనుందని అడిగి తీసుకు వెళ్ళాడు. సాధారణంగా గజపతి డబ్బులు అడగడమ్మా!" ఆమె యేమీ అనలేదు.కొడుకుని తేరిపార చూసి నిట్టూర్చింది. నిన్ననే ఎదురింటి యశోదమ్మ గారిని అడిగి తీసుకుంది ఆ యాభై రూపాయల్ని. ఆవిణ్ణి మరోసారి ఎలా అడగడం?

"మూడు రోజుల్లో ఫీజు కట్టకపోతే, ఫైను వేస్తారమ్మా!" ఆమె మౌనంగా తలూపి తిరిగింది.

"అమ్మా!" గది గుమ్మం వద్ద నిల్చుని పిల్చింది విశాలి. ఆమె ప్రశ్నార్థకంగా కూతురిని చూసింది.

"ఇదిగో! డబ్భై రూపాయలు. నేను సేవ్ చేసుకొన్న నాణేలు!"

ఆమె గుండె ఆర్ద్రతతో నిండింది.


"చూశావురా వేణూ! తోబుట్టువు ప్రేమంటే ఇదే! నీతో ఎంత కయ్యం పెట్టుకున్నా, అన్నయ్య కష్టం చూసి ఎలా తల్లడిల్లిపోయిందో చూశావా?"

"మహ గొప్పేలే!" అన్నట్టు తల్లి చాటున ముఖం పెట్టి, రెండు అరచేతుల్ని చెవుల వద్ద ఉంచుకొని, కుందేటి-చెవుల్లా ఆడించాడు.

* * * *

రోజులు విచ్చుకున్న పూరేకుల్లా కాంతిరేఖల్ని నింపుకొని, ఆ తరవాత వాడి నేల రాలిపోతున్నాయి. నిన్నటి కమ్మటి వసంతాలను గాని, చేదును నింపుకొన్న తీక్ష్ణమైన క్షణాలను గాని లక్ష్యపెట్టకుండా కాలం వృద్ధ్యాప్యం పొరపై ఇనుప పాదాలను మోపుతూ వెళ్ళిపోతూంది.

వేణు ఓ సెంట్రల్ గవర్నమెంటు ఆఫీసులో క్లర్కుగా చేరాడు. గజపతి ఓపెన్ కంపెటిషన్ పరీక్షలు వ్రాసి ట్రైనింగు తీసుకొని, ప్రక్క ఊళ్ళో గజటెడ్ ఆఫీసరు హోదాలో ఉద్యోగం స్వీకరించాడు.




వినడం, వ్రాసుకోవడం తప్ప ఇద్దరూ మళ్ళీ కలుసుకోలేకపోయారు.

ఒక రోజు గజపతి అకస్మాత్తుగా ఊడిపడ్డాడు. మిత్రుణ్ణి చూసి కన్నీరు కార్చినంత పని చేశాడు వేణు.

"ఇదిగో షర్టు గుడ్డ. రిఫ్రెషర్ ట్రైనింగుకి వెళ్ళినప్పుడు బొంబే నుండి తెచ్చాను. ఇవిగో నీ యాభై రూపాయలు." అని రెండూ ఒకేసారి అందిస్తూ, వేణు ముందున్న దినపత్రికను లాగి క్రింద పడేసి, ఎదురుగా స్టూలు పైన కూర్చున్నాడు గజపతి. వేణు దేనినీ అందుకోలేదు. మిత్రుణ్ణి తేరిపార చూశాడు. ఇప్పుడు ముఖం పెద్దదయి, నుదురు కాస్తంత వెడల్పు అయినట్టుంది. గోల్డు ఫ్రేము కళ్ళద్దాలు వేసుకున్నాడు. పదవి, హోదా కలసి వస్తే, గాంభీర్యత దానికదే పుట్టుకొస్తుందేమో! బొజ్జ కాస్తంత పెద్దదయింది. గజపతి గజటెడ్ ఆఫీసరు అయిన తరవాత కూడా, తనను మరచి పోకుండా సరాసరి ఇంటికి ఏతెంచడం అతడికి గర్వకారణంగా ఉంది.

"నేను షర్టు గుడ్డ తీసుకుంటాను. యాభై రూపాయల్ని నీ వద్దే అట్టే పెట్టు. మరొక రోజు ఈ యాభైకి మరో యాభై జోడించి తీసుకుంటాలే!"

"గుడ్! అలా గుండాలి ఫ్రెండంటే! నీ పెళ్ళికి నువ్వు చెప్పింది మరచి పోకుండా చేస్తాలే!"

"నేను ఫ్రెండునని మనసులో ఉంచుకుంటే, అదే చాలురా!"

"నోర్మూయ్! నీవు సంబరపడి పోవడం ఎవడిక్కావాలి? నీవు ఫ్రెండుగా దొరకడం నా పూర్వజన్మ సుకృతంరా! అది సరేగాని , అదోలా ఉన్నావేం? గెడ్డం గీసుకోవడం మరిచావా? లేక స్టైయిల్‌గా తయారవాలని....."

"ఏమీ లేదు. సోమరితనం."

"కొయ్యకు. ఏమీ లేదంటే ఏదో ఉందన్న మాట. గీర్వాణం చూపించకుండా చెప్పు రా!"

"మా చెల్లి పెళ్ళి ఆగిపోయిందిరా!" వేణు గొంతు గాద్గితమైంది. గజపతి ఆశ్చర్యంగా చూశాడు.

"పెళ్ళి చూపులు, సర్వమూ అయిన తరవాతనా!" వేణు తలూపాడు.

"బేడ్! వెరీ బాడ్! కొన్ని పరిస్థితులు అలాగే ఎదురవుతాయి. ఆఖరు క్షణాన కట్నం వద్ద తగాదా వచ్చిందన్నమాట!"

"లేదు. ఊళ్ళోని మిద్దెళ్ళు అమ్మేసి పెళ్ళి కొడుకు అడిగినవన్నిట్నీ సమకూర్చాలనే తీర్మానించాం. కారణం ఆర్థిక పరమైనది కాదు – విధి విలాసం."

"అంటే?"

"టేబుల్ పైన స్టూలు నుంచి విశాలి సిలింగు ఫ్యాను తుడుస్తూ క్రింద పడింది. కాలు విరిగింది మూడు నెలల్లో బాగయి పోతుందని మా తరుపు పెద్దలు నచ్చజెప్పడానికి ఎంతో ప్రయత్నించారు.

'కుంటుతూ నడవడం తప్పదు కదా!" అని తిరస్కరించారు." ఈ మాటలంటున్నప్పుడు వేణు కళ్ళలో నీరు ఉబికింది.

"ఛ, యేడ్వటం యేమిట్రా?"

"నా కోసం కాదురా! అమ్మ మంచాన పడింది. నాన్న రోజు రోజుకీ క్రుంగిపోతూ ఉద్యోగానికి వెళ్తున్నారు."

గజపతి ఊరకుండిపోయాడు. అలా చాలా సేపు కూర్చున్న తరవాత, గజపతి మౌనంగా వేణు, పెరటి వేపు నడిచి, ముఖం కడుక్కొని, చన్నీటిని మెడ పైన చల్లుకొని హాలులోకి వచ్చాడు.

"కాఫీ స్ట్రాంగ్‌గా కావాలా? ఈ మధ్యే కాఫీ చేయడం అమ్మ నేర్పింది, విశాలి అత్తవారింటికి వెళ్ళిపోతుం దని."

"ఆగు, ముందు మీ అమ్మగారిని చూడాలి." అని వేణు అందిచ్చిన టవలుతో తుడుచుకొని కదిలాడు.

"నమస్కారం. బాగున్నారా?"

ముత్యాలమ్మ తన చత్వారపు కళ్ళను మెల్లగా విప్పి చూసింది.

"నువ్వా నాయనా! చూస్తున్నావుగా ఎలా ఉన్నానో!" ఆమె మునుపులాగే నవ్వడానికి ప్రయత్నించింది. కాని ఆమె కళ్ళలో నవ్వు తొణికిస లాడేందుకు బదులు కన్నీరు మెరిసింది. గజపతి మౌనంగా మంచం ఓరన కూర్చున్నాడు.

"మిమ్మల్ని ఒకటి అడుగుతాను. అది అడగబోయే ముందు రెండు మాటలు చెప్పాలి. వాస్తవానికి మేం

## ది ఫ్రెండ్ ఇన్ నీడ్....

ఆస్థిపరులమే! మా నాన్న చిన్నప్పుడే పోవడాన, నేను చిన్నవాణ్ణి కావడాన మా మామయ్య మా ఆస్థితో ఫుట్‌బాల్ ఆడుతున్నాడు. ఆ ఆటలోని తుది గెలుపుని కోర్టు చూసుకుంటుంది లెండి. అంధువల్ల మేం ఇన్నాళ్ళూ అన్ని పాట్లు పడవలసి వచ్చింది. ఇకపోతే నా గురించి ఒక మాట. నేను స్కూలు రోజుల్లో గాని, కాలేజీ రోజుల్లో గాని అమ్మాయిల్ని ప్రేమించడం ఎరగను. అంతేకాదు, ఈ క్షణం వరకూ ప్రేమించి ఎరగను. అసలు నిజం మీ ముందుంచే తీరాలి. ఏ అమ్మాయీ ఇంతవరకూ నన్ను ప్రేమించ డానికి ముందుకు రాలేదు. ఎటూ ఛాన్సు లేదు గనుక, పెళ్ళి చేసుకొని నా భార్యను మాత్రమే మనసార ప్రేమించాలని తీర్మానించాను. ఇప్పుడు అసలు విషయానికి వస్తున్నాను. విశాలిని నాకిచ్చి పెళ్ళి చేస్తారా?"

ముత్యాలమ్మ బదులివ్వకుండా కనురెప్పల్ని ఆడించింది.

"నాయనా! నువ్వు ఆఫీసరువయావని వేణు చెప్పాడు. మేం అంతగా....."

"నన్ను తతిమ్మా వాళ్ళ లిస్టులోకి ఎక్కించేయ కండి. అంతా మీ ఇష్టం. విశాలి మీ కూతురే కావచ్చు. కాని నా దృష్టిలో ముందుగా కనిపించేది నా ఫ్రెండు చెల్లెలు. ఆమెను కంట నీరు పెట్టనివ్వ కుండా చూసే బాధ్యత నాది. కొన్నాళ్ళకు విశాలి కాలు పూర్తిగా బాగయి పోతుంది. అలా కాక పోతే, విశాలి రేపు కొంచెం కుంటుతూ నడవవచ్చు. కాస్తంత కుంటుతూ నడవడంలో వయ్యారం ఉంటుందంటారు కథలు వ్రాసే వాళ్ళు. ఓ. కే. మా అమ్మను ఒప్పించే బాధ్యత నాది."

ముత్యాలమ్మ కన్నీరు విడుస్తూ గజపతిని దగ్గరకు రమ్మని సైగజేసి, అతడి ముఖాన్ని రెండు చేతులతోనూ నిమిరింది.

** *** **

మూడు గంటల ప్రాంతాన గజపతి వెళ్ళి పోయాడు.

గజపతిని బండెక్కించి, ఇల్లు చేరుకున్న వేణుకి సర్వమూ రంగుల కలగా మెరిసే మేఘపు కొసలా కనిపించింది. మేరు పర్వతం అంతటి సమస్య మంచులా కరగడం అంటే ఇదేనేమో! ఇక రేపట్నించి నాన్న ఉద్యోగానికి వెళ్ళేప్పుడు వంగి నడుస్తూ వెళ్ళనవసరం లేదు.

గజపతి వచ్చి, సంభాషణ జరిపి వెళ్ళిన దగ్గర్నుంచి విశాలి కనిపించడం లేదు. అంటే, అంతావిని, నమ్మాలో నమ్మకూడదో తెలియక, గది తలుపులు బిడాయించుకు కూర్చుంది.

ఎనలేని హుషారు ముంచుకు రావడం వల్ల, వేణు పడక పైన వాలి, కాసేపు కళ్ళుమూసుకొని, జరిగినదంతా నెమరు వేసుకొని, అది కల కచ్చితంగా కాదని నిర్ధారించుకొని, లేచి షేవింగ్ చేసుకొని, తల్లి


# నయం చేసే శక్తి మీ చేతుల్లోనే ఉంది.

మీ చేతుల వెచ్చని సౌమ్యమైన స్పర్శ, అయొడెక్స్‌లో గల నయం చేసే శక్తి— ఇవే తనకి కావలసినవి. అందుకే అయొడెక్స్‌ను అందుబాటులో ఉంచుకోండి. ఎందుకంటే అయొడెక్స్‌లో గాయపడిన ధాతువులను నయంచేసే అయొడిన్, నొప్పిని తగ్గించే మిథైల్ శాలిసిలేట్ చేరి ఉన్నాయి.

**అయొడెక్స్ రోజుకు రెండుసార్లు రెండింతలు గుణకారి.**

నొప్పి తగ్గేవరకూ, ఆ తర్వాత రెండు రోజుల వరకూనూ రోజుకు రెండుసార్లు అయొడెక్స్ వాడమని సిఫారసు చేస్తున్నారు డాక్టర్లు. ఎందుకంటే, నొప్పి ఒక లక్షణం మాత్రమే కాగా అసలు సమస్య లోపలి ధాతువుకైన గాయం.

కనుక మీ ఆప్తులు ఎవరైనా కీళ్ల పట్లు బెణుకులు, కండరాల పట్లు, ఒళ్లు నొప్పులతో బాధపడటం జరిగితే కాస్త అయొడెక్స్ మర్దించండి. రోజుకు రెండుసార్లు. తమని రెండింతలు శీఘ్రంగా మళ్లీ చురుకుగా చేసినందుకు వారు మీకు ఋణపడి ఉంటారు.

SKOF—ఎస్‌కేఎఫ్ ఉత్పాదన


కీళ్ల పట్లు తనని కట్టి పడేయడం దేనికి?





అయొడెక్స్®

నయం చేసే శక్తిగల నమ్మకమైన బామ్.

ELL-1510




షర్టూ తెల్ల ప్యాంటూ వేసుకొని, మృదువైన సాయంత్రం లోకి నడకసాగించాడు. రోడ్డు చివరన అందరినీ అడ్డగిస్తూ చిల్లరడబ్బుల్ని అడుగుతూన్న కుంటివాణ్ణి చూసి, అతడికే మొదటి సారిగా చిరాకనిపించలేదు. కుంటివాడి వద్దకు వెళ్ళి అతడి డబ్బాలో ఓ అర్ధ రూపాయి బిళ్ళ వేసి, తిరిగేటప్పటికి ప్రక్కనే కారు వచ్చి ఆగడం చూసి, అప్రయత్నంగా రెండడుగులు వెనక్కి వేసి చూశాడు.

"వేణూ! ఇది మీ వీధేనా?" కారులో పల్నించి అడిగేసే వ్యక్తిని వంగి చూశాను. ఆశ్చర్యమే తానై చూశాడు వేణు. ఆయన చీఫ్ అకౌంట్సు ఆఫీసరు!

మీరా సార్!"

"అవునోయ్! నువ్వేదో పనుండి వెళ్తున్నట్లున్నావు".

"నో సార్! మీరు చెప్పండి సార్!"

"మరేం లేదు. ఒకరిని వెతుక్కుంటూ వచ్చాను. ఇల్లు దొరకడం లేదు. వీధిమాత్రం ఇదే!'

"ముందు మా యింటికి రండిసార్' అక్కణ్ణుంచి వాకబు చేద్దాం".

"అలాగే! ముందు కారెక్కు "

వేణు డోరు తెరిచి వెనుక సీట్లో కూర్చున్నాడు.

కారులోంచి దిగగానే వేణు ఇంట్లోపలకు పరుగెత్తాడు "విశాలీ! విశాలీ!" గట్టిగా పిలిచాడు అన్నయ్య అరుపు విని పెరటి నుండి విశాలి వచ్చింది.

"మా చీఫ్ అకౌంటు ఆఫీసరుగారు వచ్చారు మా హెడ్డాఫ్ ది ఆఫీసు అయనే! కాఫీ చేసిపెట్టు. త్వరగా!" అని పురమాయించి, గుమ్మం వద్ద నిల్చున్న చీఫ్‌ని సాదరంగా లోపలకు ఆహ్వానించి వాలు కూర్చి వేసాడు వేణు.

కారుడ్రైవరు కారులో నే ఉండిపోయాడు.

ఎప్పుడూ సఫారి సూటులో కనిపించే ఛీఫ్ ఆ రోజు పంచె కట్టుకున్నాడు. భుజాన ఉత్తరియము వేలాడుతూంది. ముఖాన పడుతున్న చెమట చుక్కల్ని ఆయన ఆ ఉత్తరియంతో తుడుచుకుంటున్నారు. ఆయన ముఖమెందుకో కలవలపడుతున్నట్లుంది. అప్పుడప్పుడు ఆయన చేంబర్‌లోకి వెళ్ళేటప్పుడు చేస్తున్నట్లే, వేణు కూర్చొకుండా ఆయన కెదురుగా కొంచెం దూరాన నిల్చున్నాడు.

"చూడు వేణూ! ఈ ఇంటి నెంబరు గల ఇళ్ళెక్కడుందో చూసి చెప్పగలవా?" ఆయన జేబులో నుంచి ఓ చీటి తీసి అందిచ్చారు. వేణు దానిని అందుకొని తేరిపార చూసి, ఓసారి నుదురు నొక్కుకొని, కాఫీ కప్పుతో ప్రవేశించిన విశాలిని చూసి దగ్గరకు పిలిచాడు. ఆమె మెల్లగా కాఫీ కప్పుని ఆయన చేతికందిచ్చి, దెబ్బతిన్న కాలుని నేలపైన బలంగా మోపకుండా చూసుకుంటూ, నిదానంగా నడచి వచ్చి అన్నయ్య ముందు నిల్చుంది.

"నాకు నడవటం కష్టంగా ఉందని తెలుసుకదా, కాఫీ కప్పు నువ్వే తీసుకువచ్చి ఇవ్వచ్చు కదరా అన్నయ్యా!" ఆమె మెల్లగా అంది. అతను నొచ్చుకున్నట్లు ముఖం పెట్టి, "ప్చ్" అని చెల్లి చేతికి ఆ చీటిని అందిచ్చి, "ఈ ఇంటి నెంబరు ఆయనకు కావాలట." అని మెల్లగా అన్నాడు. ఆమె చీటిని చూసి, కోపంగా అన్నయ్య ముక్కును ఓసారి గట్టిగా లాగి, "నీకుమతిపోతుందిరా అన్నయ్యా! ఆఫీసరుగారిని చూసి, తప్పు చేసినట్లు అలా కంగారుపడతావేం? ఈ ఇంటి నెంబరు మనదే!" అని లోపలకు వెళ్ళిపోయింది.

"అవును సుమా!" అనుకొని, "సార్!" అని గట్టిగా పిలిచాడు.

చీప్ తలెత్తి చూచారు.

"ఈ ఇంటి నెంబరుగల ఇల్లు మాదే సార్!"

"అలాగా!' ఆయన కళ్ళను పెద్దవి చేసుకొని చూశారు. "ఎవరు కావాలి సార్?"

"గజపతి అనే అబ్బాయి .. "

"నా ఫ్రెండ్ సార్!"

"అలాగా! ఈవేళ సాయంత్రం మూడు గంటల ప్రాంతాన మా ఇంటికి వస్తాడని అతని తల్లి మాకు ఉత్తరం వ్రాసారు. ఇంతవరకూ రాలేదు. గజపతి మీ ఇంటికి రాలేదా?"

"వచ్చాడు సార్! మూడు గంటలకు వెళ్ళిపోయాడు. నేనే బండెక్కించి వచ్చాను"

"ఎక్కడికి?"

"వాడి ఊరుకి.

"ఊరికా!" ఆయన హతాశుడై లేచి నిల్చున్నారు. వేణుకి యేమి తోచక బిత్తర చూపులు చూస్తున్నాడు.

"నాకంతా అగమ్యగోచరంగా ఉంది. మొదట మీ ఇంట్లో దిగి, ఫ్రెండ్‌తో బాటు మా అమ్మాయిని చూసేందుకు వస్తాడని అతని తల్లి వ్రాసారు. ఇప్పుడిల్లంతా బంధుమిత్రులతో నిండి ఉంది. వాళ్ళకేం చెప్పాలి? ముఖ్యంగా మాయందున్న పొరపాటు యేమిటో బోధపడటంలేదు. మోటార్ సైకిల్‌తో బాటు, ఒక చిన్న బంగళా కూడా కట్టిస్తానని వ్రాశాను. నగదూ, బంగారమూ కలసి, మొత్తం లక్ష రూపాయలకు తక్కువకాకుండా చూస్తానని కూడా మాటిచ్చాను. మరెందుకిలా జరిగిందో అర్థం కావటంలేదు ఊరికి రావడమే మా అమ్మాయిని చూడడం కోసం. మరి మా అమ్మాయిని చూడకుండానే ఎందుకు వెళ్ళిపోయాడో!" ఆయన భారంగా అడుగులేస్తూ కారు వేపు నడిచాడు.

గజపతి తన చీఫ్ అకౌంట్సు ఆఫీసరుగారి అమ్మాయిని చూడటానికి ఈ ఊరొచ్చాడన్న మాట! వేణు ఆశ్చర్యం నుండి తేరుకొనేందుకు కొన్ని నిమిషాలు పట్టింది.

వేణు గదిలోకి ప్రవేశించేటప్పటికి విశాల గోడకు జేరబడి వెక్కి వెక్కి ఏడుస్తూ కనిపించింది. ముత్యాలమ్మ నీరసంగా చూస్తూ, కూతురి తలను నిమురుతూ కారణం అడుగుతూంది.

"ఎందుకేడుస్తున్నావ్? ఇప్పుడేమయిందని?" చెల్లి భుజం కుదుపుతూ అడిగాడు వేణు. ఆమె బదులివ్వలేదు. అలా యేడుస్తూనే నిల్చుంది.

"నేను కారణం చెప్పనా?"

విశాలి చటుక్కున యేడ్పు ఆపి, అన్నయ్య వేపు చూసింది.

"గజపతికి నిక్ నేమ్సు పెట్టి, ఎగతాళిగా కామెంట్సు పాస్ చేసే రోజులు జ్ఞప్తికి వస్తున్నాయి కదూ!'

ఆమె ఈసారి అన్నయ్య గుండెలో తలదాచుకుంది. □